ప్రజాశక్తి
మంగళ వారం 25 ఫిబ్రవరి 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మోటుపల్లిని ..

పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తాం

బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కాకతీయులు, చోళ రాజుల నాటి అభయ శాసనాల భద్రతతో పాటు, మోటుపల్లిని పర్యాటక రంగంగా అభివద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. మోటుపల్లిలోని వీరభద్రేశ్వర స్వామి దేవస్థానం అభివద్ధిపై సంబంధిత అధికారులు, ఎన్‌జిఒలతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయ గణపతి దేవుడి అభయ శాసనం, అన్న పోతారెడ్డి అభయ శాసనం, ప్రౌఢ దేవరాయల అభయ శాసనాలను భద్రపరుస్తామని తెలిపారు. ఇందుకోసం దేవాలయం సమీపంలో మ్యూజియం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాంతంలో శ్రీకష్ణదేవరాయులకు ముందు కొండవీటి రాజుల శాసనాలు, కాకతీయుల నాటి శాసనాలు వెలుగులోకి వచ్చాయన్నారు. తవ్వకాలలో 13 చారిత్రాత్మక పంచ లోహ విగ్రహాల లభ్యమైనట్లు తెలిపారు. వాటిని విజయవాడ, హైదరాబాద్ లోని నాంపల్లి స్టేట్ మ్యూజియంలో భద్రపరిచినట్లు తెలిపారు. వాటిని తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలోని బాపూ మ్యూజియంలో భద్రపరిచిన వీరభద్ర స్వామి విగ్రహాన్ని మోటుపల్లికి తెప్పిస్తామన్నారు. మోటుపల్లి దేవస్థానంలో తమిళం, సంస్కృత లిఖితమైన అభయ శాసనాలను తెలుగులోకి అనువందించి రాళ్లపై చెక్కిస్తామని తెలిపారు. చారిత్రాత్మక సంపదను భద్రపరచడం, ప్రజలందరూ సందర్శించేలా పర్యాటక ప్రాంతంగా అభివద్ధి చేస్తామన్నారు. పురావస్తు శాఖ పరిశోధకుల సహకారంతో ఈ పనులు చేయాలన్నారు. ఈ పనులను ఎన్‌జిఒల సహకారంతో తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో చీరాల ఆర్‌డిఒ చంద్రశేఖర నాయుడు, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి.సాయిబాబు, పురావస్తు శాస్త్రవేత్త జ్యోతి చంద్రమౌళి, మోటుపల్లి హెరిటేజ్ సొసైటీ కార్యదర్శి దశరథ రామిరెడ్డి, సభ్యుడు ఊటుకూరి శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

అన్నదాతకు భరోసా ఇదేనా..?

- మొక్కుబడిగా కేంద్రం రూ.2వేలు
- రెండు బస్తాల ఎరువులు కూడా రానివైనం
- రాష్ట్రం ప్రకటించిన రూ.20వేలు ఊసే కనిపించని దైన్యం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

యూరియా బస్తా రూ.300. డిఎపి బస్తా రూ.1350 ధర పలుకుతోంది. కాంప్లెక్సు ఎరువు బస్తా రూ.1800 ఉంది. పొలంలో ఒక కూలి మనిషికి రోజుకు వేతనం రూ.500 తక్కువ లేదు.ఈ పరిస్థితుల్లో కేంద్రం అన్నదాతకు పెట్టుబడి, ఆర్థికసాయంతో పాటు వారి ఉపాధిని మెరుగుపరచడం లక్ష్యంతో ఏటా రూ.6 వేలు ఇస్తోంది. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఈ సాయం అందిస్తోంది. రైతులకు అందించే ఈ సాయం ఇపుడున్న పెట్టుబడి ఖర్చుల్లో ఎందుకు పనికి వస్తుందో ఆలోచించాలి. పాలకుల దృష్టిలో రైతుల సంక్షేమం ఉద్దరణ భరోసా ఎలాఉందో విధితమవుతోంది. రెండుబస్తాల డిఎపి కూడా రావడం లేదు. నలుగురు మనుషులకు కూలికి కూడా సరిపోతాయో లేదో చెప్పలేం.కేంద్ర సాయం ఇలా ఉంది. సోమవార పిఎం కిసాన్‌సమ్మాన్ నిధి నుంచి రైతుల ఖాతాల్లో ఈ రెండు వేల రూపాయలు జమ కానున్నాయి. కేంద్రం ఈ కార్యక్రమాన్ని బీహార్‌లోని భాగల్పూర్ కేంద్రంగా సోమవారం ప్రారంభించారు. జిల్లాలో 2లక్షల 49 మంది రైతులకు 49.51 కోట్లు జమ కానుంది. ఏటా రూ.148.50 కోట్లు కేంద్రం నుంచి రైతులకు అందుతుంది.ఇక రాష్ట్రం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అతీ గతీలేదు. అన్నదాతకు భరోసా కల్పించేందుకు ఏటా రూ.20వేలు ఇస్తామని కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టింది. ఇప్పటికి ఎనిమిది నెలలు కావస్తోంది. దానిపై స్పష్టత లేదు. ఎన్నికలకు ముందు సూపర్‌సిక్స్ అంటూ చంద్రబాబు ఊదరగొట్టారు. ఇపుడు డబ్బులు లేవంటూ వాటిని పక్కనబెట్టేశారు. ఎన్నికలు ముగిసాక ఖరీఫ్‌తోపాటు రబీ సీజన్ కూడా పోయింది. రెండు సీజన్లలోనూ అన్నదాత భరోసా అడ్రసు లేకుండా పోయింది. వచ్చేఏడాది జూన్ నుంచి ఇస్తామని చెబుతున్నారు. రాష్ట్రమే రూ.20వేలు ఇస్తుందా?లేక కేంద్రం ఇచ్చే రూ.6వేలు మినహాయించి మిగతా రూ.14వేలు ఇస్తారా? అన్నదీ స్పష్టత లేదు. గతప్రభుత్వం కేంద్రం ఇచ్చేది పోను రూ.7,500 రైతులకు జమచేసింది. ఏటా రూ.13,500 అందాయి. ఇపుడు కేంద్రం తక్కువ సాయం కావడంతో ఖాతాల్లో వేశారు. రాష్ట్రం ఇవ్వాలంటే భారీగానే నిధులు కావాలి. రాష్ట్రం ప్రకటించినట్లు రూ.20వేలు ఇవ్వాలంటే జిల్లాలో ప్రస్తుతం అర్హులుగా ఉన్న రైతులకు రూ.500 కోట్లు కావాలి. ఇపుడున్న పరిస్థితుల్లో వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకే ప్యాకేజీలకు ▶ 2లో

తవనం చెంచయ్య, పమిడి కోటయ్యల

ఉద్యమ స్ఫూర్తి ఆచరణీయం

వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి నిస్వార్ధ సేవలందించిన తవనం చెంచయ్య, పమిడి కోటయ్య చిరస్మరణీయులు పలువురు వక్తలు కొనియాడారు. వారందించిన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మింకోవాల్సిన అసం ముందని పేర్కొన్నారు. సుందరయ్య భవన్‌లో సిపిఎం జిల్లా పూర్వ కార్యదర్శులు తవనం చెంచయ్య, పమిడి కోటయ్య సోమవారం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు ఘన నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు వై.సిద్ధయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు అగ్రనాయకుల్లో తవనం చెంచయ్య,పమిడి కోటయ్య ముఖ్యులని తెలిపారు. ప్రకాశం జిల్లా కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి, పార్టీ ఉద్యమానికి ఎంతగానో కషి చేసినట్లు తెలిపారు. కూలి పోరాటాలు, భూ పోరాటాలు, విస్తతంగా నడిపిన చరిత్ర వారికి ఉందన్నారు. వారు జీవించినంత కాలం సాధారణమైన , నిరాడంబర జీవితాన్ని గడిపిన ఆదర్శ వంతులుగా పేర్కొన్నారు. కోటయ్య, చెంచయ్య అందిన స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమంలో అందరమూ కొనసాగు తున్నామని తెలిపారు. 1964లో కమ్యూనిస్టు పార్టీ చీలినప్పుడు వీరద్దరు సిపిఎంలో ఉన్నారని గుర్తు చేశారు. ప్రకాశం జిల్లాలో సిపిఎం ఉద్యమాన్ని నిర్మించడంలో తొలితరం నేతలుగా పేర్కొన్నారు . ఒంగోలు పట్టణంలో పార్టీ నిర్మాణానికి ప్రభు లింగాచారి, మాజీ ఎమ్మెల్యే సూధనగుంట సింగయ్య, నాగిశెట్టి రంగారావు, మన్నేపల్లి కోటేశ్వరావు, యువజన సంఘం నాయకులు పఠాన్ నబీఖాన్ ఎంతోవ కృషి చేసారన్నారు. సైకిల్ పై సిపిఎం జెండా కట్టుకొని పార్టీ ప్రచారం తో పాటు ప్రజాశక్తిని పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. తొలుత పమిడి కోటయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు జాలా అంజయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. తవనం చెంచయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి. కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు జి.రమేష్,పి.కల్పన,కె. రమాదేవి, బి.రఘురాం, సిపిఎం సీనియర్ నాయకులు. జి. నరసయ్య, ఎస్ .నరసింహారావు, సత్యం మాస్టర్, ప్రజా సంఘాల నాయకులు, నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చెంచయ్య, కోటయ్య చిత్ర పటాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజా సేవకుడు

లక్ష్మణరావును గెలిపించాలి

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి. రమాదేవి

ప్రజాశక్తి- భట్టిప్రోలు

నిస్వార్ధ రాజకీయ నాయకుడు, ప్రజా సేవకుడు, నీతి నిజాయతీగా నిబద్ధతతో పనిచేసే కెఎస్. లక్ష్మణరావు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి. రమాదేవి కోరారు. లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ భట్టిప్రోలులో సోమవారం విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ కార్మిక, కర్షక ,రైతు, కౌలు రైతు, ఉద్యోగ, ఉపాధ్యాయ మరియు పలు ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్. లక్ష్మణరావు గెలుపు ఈ సమాజానికి అవసరమన్నారు. గత 14 ఏళ్ల పాటు ఎమ్మెల్సీగా సామాన్య జీవితంతో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి కెఎస్.లక్ష్మణరావు అని తెలిపారు. ఈనెల 27న నిర్వహిస్తున ఎమ్మెల్సీ ఎన్నికలలో లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ఆయన విజయానికి సహకరించాలని కోరారు. కూటమి నాయకులు ఎక్కడికక్కడ లక్ష్మణరావు గెలుపును అడ్డుకునేందుకు పలు రకాలుగా కుయుక్తులు పన్నుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగస్తులను బెదిరింపులకు గురిచేస్తున్నట్లు తెలిసిందన్నారు. ప్రజా నాయకుడు లక్ష్మణరావు గెలుపును ఏ ఒక్కరూ అడ్డుకోలేరని తెలిపారు. ఉద్యోగస్తులను, పట్టభద్రులను కూటమి నాయకుల బెదిరింపులకు గురిచేడం సరికాదన్నారు. పెద్దల సభలో మేధావులు విద్యావంతులు మరియు ప్రశ్నించే తత్వం కలిగిన పోరాట యోధులు మాత్రమే ఉండాలన్నారు. అలాంటి వ్యక్తి లక్ష్మణరావు మాత్రమేనని తెలిపారు. ఓట్లను కలిసి కరపత్రాలను అందజేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే

కేంద్రం కొత్త మార్కెటింగ్ చట్టం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన వ్యవసాయ మార్కెటింగ్ చట్టాన్ని తీసుకొచ్చినట్లు అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ధ్వజమెత్తారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల వెంకయ్య మాట్లాడుతూ ప్రధాని మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెబుతూ మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్లు రాతపూర్వకంగా ఇచ్చిన హామీని మరిచి , వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే మార్కెటింగ్ చట్టాలను తీసుకురావడం దుర్మార్గమన్నారు. అయినప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి కనీస స్పందన లేదన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో మార్చి 5 నుంచి 10 వరకూ నిరవధిక ధర్నాలు, నిరాహార దీక్షలు, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి, ఆయా రాష్ట్రాల అసెంబ్లీలలో పంటల మద్దతు ధరపై తీర్మానాలు చేసేలా ఒత్తిడి పెంచుతున్నామన్నారు. ఏప్రిల్ 15,16,17 తేదీలలో అఖిలభారతకిసాన్ సభ జాతీయ మహాసభలు తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వీరారెడ్డి,జిల్లా అధ్యక్షుడు వడ్డే హనుమారెడ్డి, రైతు సంఘం నాయకులు ఉప్పుటూరు ప్రకాశరావు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావు, రైతు సంఘం నాయకులు శివారెడ్డి పాల్గొన్నారు.

ఆహారంపై అవగాహనతో వ్యాధులు దూరం

మాట్లాడుతున్న డాక్టర్ నాగేశ్వరరావు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఆహారంపై అవగాహన జబ్బులకు దూరంగా ఉండేందుకు దోహదపడుతుందని డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక సుజాత నగర్ అజంత ఎన్‌క్లేవ్‌లోలో ఆహారంపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్యం మనం తీసుకునే ఆహార నియమాలపై ఆధారపడి ఉంటుందన్నారు .ఆహారం పట్ల అవగాహన ఉంటే అనేక జబ్బులకు దూరంగా ఉండవచ్చునని తెలిపారు. డబ్బు దుబారా కాకుండా చేస్తుందన్నారు. ఈ సందర్భంగా గుండెపోటు లక్షణాలు, జీవన శైలి, శారీరక మార్పులు,శారీరక శ్రమ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి చిగురుపాటి చిన్నాజీ మాట్లాడుతూ జెవివి మీట్ ద ఎక్స్‌పర్ట్ పేరుతో ఒంగోలు లో వివిధ అపార్ట్మెంట్లలో వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన వారు తమను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అజంత ఎన్‌క్లేవ్ కమిటీ అధ్యక్షుడు ఏనుగంటి రంగారావు అధ్యక్షత వహించారు.

స్టాక్ పాయింట్లలో జేసీ తనిఖీ

తనిఖీ చేస్తున్న జేసీ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక పౌరసరఫరాల స్టాక్ పాయింట్లును జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం ఆయన స్టాక్ పాయింట్‌లోని మార్చి నెలకు అందజేసిన నిత్యవసర వస్తువుల వివరాలను పరిశీలించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా చౌక ధర దుకాణాలకు రవాణా అవుతున్న సోర్టెక్స్ 45 బియ్యం, చక్కెర స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. ఐసిడిఎస్ స్కీం ద్వారా, బాలింతలకు, గర్భిణీలకు పంపిణీ చేయాల్సిన కందిపప్పు, పామోలియన్ నూనె నాణ్యతను పరిశీలించారు. హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ జి.వరలక్ష్మి, స్థానిక గౌరవం ఇన్‌ఛార్జి జయలక్ష్మి, తహశీల్దార్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు భరోసా ఇదేనా?

(మొదటిపేజీ తరువాయి)

నిధులు ఇవ్వడంలేదు. ఇక భరోసాలకు ఎక్కడనుంచి అన్నదే ప్రశ్నార్ధకంగా మారింది. వాస్తవానికి రైతులకు ఈ సాయం ఒక్కసారిగా ఇస్తేనే కొంత మేలు జరుగుతుంది.సాగుకు ఉపయోగపడుతుంది. ఇపుడు రబీ కూడా ముగిసింది. పంట చేతికి అందుతోంది. ఈ సమయంలో రైతులకు గిట్టుబాటుధర కావాలి. ఇపుడు ధరలు పడిపోయాయి. రైతులు ఏదైతే కోరుకుంటున్నారో దాన్ని అందించే పరిస్థితిలో పాలకులు లేరు. విదేశాల నుంచి దిగుమతుల కారణంగా శనగలు,పప్పుదాన్యాల ధరలు పతనమయ్యాయి. రైతులు ధరల కోసం రోడ్లెక్కుతున్నారు. వాటిని పట్టించుకోకుండా మొక్కుబడి సాయాలతో రైతులను ఆదుకోవడం అంటే ప్రచారం తప్ప ఆచరణలో సాధ్యం కాదు. రైతుల పరిస్థితి ఎలా ఉందో కళ్లారా చూస్తున్నాం. మిర్చి ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. మార్కెట్లలో మిర్చిని కారుచౌకగా అమ్ముకుంటున్నారు. మిగతా ఉత్పత్తుల ధరలూ ఇదే పరిస్థితి. పాలకులు చిత్తశుద్ధితో రైతుల సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటే తప్ప వ్యవసాయం బలోపేతం కాదని గుర్తించాలి.

జార్జి కళాశాలలో 'స్పోర్ట్స్ కార్నివాల్-2కె25'

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని జార్జి ఫార్మశి కళాశాలలో 'స్పోర్ట్స్ కార్నివాల్-2కె25'తో పాటు సాంస్కృతిక ఉత్సవ్-2025 ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన పోస్టర్లను ఆ కళాశాల సెక్రటరీ డాక్టర్ ఆదిమూలపు సతీష్ సోమవారం ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ సతీష్ మాట్లాడారు. స్పోర్ట్స్ కార్నివాల్ 2కె25నకు మార్కాపురం డివిజన్ స్థాయిలో ఫార్మశి కళాశాలల్లోని విద్యార్థులు, ప్రొఫెషనల్ కళాశాలల విద్యార్థులతో పాటు డిగ్రీ కళాశాలల్లో చదువుకునే వారంతా పాల్గొనవచ్చన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, షటిల్, క్యారమ్స్ వంటి పోటీలు జరుగుతాయన్నారు. వీటితో పాటు పాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి ప్రదర్శించవచ్చన్నారు. రీల్స్ కూడా చేయవచ్చన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.రాజా జయరావు, డాక్టర్ సునీత, డాక్టర్ అశోక్, ముజీబ్, కళాశాల అధ్యాపక బందం, అధ్యాపకేతర బందం పాల్గొంది.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 457/2024

కోటా తిరుమల కొండయ్య ....వాది

వర్సస్

శివాపురం అఖిల్ సాయి ....ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

శివాపురం అఖిల్ సాయి తండ్రి హనుమంతు బాబు,
వయస్సు 30 సం.లు, సాఫ్ట్వేర్ ఉద్యోగి,
ఈశ్వరమ్మ దేవస్థానం వెనుక, పోస్ట్ ఆఫీస్ దగ్గర,
మెయిన్ రోడ్, కొమరోలు గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 25-02-2025న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీపరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం : **9393442442**

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 405/2021

కార్పొరేషన్ బ్యాంకు, మార్కాపురం రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్యాంకు మేనేజర్, మార్కాపురం .... వాది

వర్సెస్

బత్తుల లంబుర్ట్ బుంటి వగైరా .....ప్రతివాదులు

టు,

1వ ప్రతివాది:
బత్తుల లంబుర్ట్ బుంటి, తండ్రి: శ్రీహరిబాబు
2వ ప్రతివాది: కంద్రు రజనీ,
భర్త: బత్తుల శ్రీహరిబాబు
ఇద్దరి నివాసం: డోర్ నెం:1-203-ఎ-174-బి-1.
విద్యానగర్, తర్లుపాడు రోడ్డు, మార్కాపురం టౌన్
అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

ఈ నెంబరు వాది దావా ప్లయింట్ పరిహారం రాబట్టుకొను నిమిత్తం మీపై దాఖలు చేసినందున ఈ దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు 28-02-2025వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
పురాణం సుబ్రహ్మణ్యం
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

IA No : 948/2023
AS No . /2025

Between

పసుపులేటి కోటేశ్వరరావు... పిటిషనర్ /అప్పిలెంటు

మరియు

మందపాటి శ్రీనివాసరావు ...రెస్పాండెంట్

To

మందపాటి శ్రీనివాసరావు,
తండ్రి వెంకటరావు, వయస్సు 38 సంవత్సరాలు,
డోర్ నెంబర్ 47, మెకానిక్, ఎన్జీవో కాలనీ,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో కోర్టు వారు నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపగా నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టువారు నీకు నోటీసు నిమిత్తం తేది: 05-03-2025 కు వాయిదా వేసి ఉన్నారు. కావున ఆ రోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో నీవు స్వయంగా గాని లేదా మీ ఏజెంట్ ద్వారా సంజాయిషీ తెలుపుకొనవలెను లేని యెడల కోర్టు వారు కేసును పరోక్షమున తీర్మానించబడును

ఇట్లు
మేకల రామమూర్తి
అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 112/2020

కోటకొండ వీరమ్మ మరియు ఇతరులు ... వాదులు

వర్సెస్

కోటకొండ మల్లికార్జున మరియు ఇతరులు .....ప్రతివాదులు

టు,
డి-6). మీనిగ మణి, తండ్రి: మల్లికార్జున
డి-7). మీనిగ సోమశ్రీ, తండ్రి: మల్లికార్జున
ఇరువురి నివాసం: కంభం గ్రామం మరియు
మండలం, ప్రకాశం జిల్లా.
డి-6, డి-7 ఇరువురు మైనర్లు, రిప్రజెంటెడ్ బై వారిరువురి గార్డియన్ నల్లబోతుల పార్వతి, భర్త: ఆదెయ్య,

పై నెంబరు దావాను వాదులు ప్రతివాదులపై ఉమ్మడి కుటుంబ ఆస్థుల భాగ పంపకములు కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో కోర్టు వారు డి-6, డి-7లకు (ప్రతివాదులు) అనేక పర్యాయములు నోటీసులు జారీ చేసిననూ తీసుకొనక కాలాయాపన చేయు చున్నందులకు గానూ సదరు నోటీసులు పేపర్ ప్రకటన ద్వారా డి-6, డి-7లకు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున మీరు తేదీ: 27-02-2025న స్వయముగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ ఉదయం 10:30 గంటలకు శ్రీయుత కోర్టు వారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు దావా తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

తేదీ: 27-02-2025 **తోడేటి వెలుగొండయ్య,**
మార్కాపురం **వాదుల తరపు అడ్వకేట్**
సెల్:9963287257.

వేలం ప్రకటన

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 2/18
in
OS No : 96/15

గోరంట్ల శాంతయ్య ....DHR

V/s

బాలినీడి మోహనరావు, (Died) వగైరాలు..JDR'S

పై నెంబరు EP లో ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైకోర్టువారుది:06-03- 2025న ఉదయం గం 10=30 ని.ల నుండి గం 5.00 ల లోపు పై కోర్టులో బహిరంగ వేలము జరుగును. వేలం నందు పాల్గొనదలచినవారు పై తేదీన పైకోర్టునందు హాజరు అయి షరతులకు లో బడి వేలంలో పాల్గొనవచ్చును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు :

Prakasam District InKollu SRO- inkollu Mandal-pavuluru Village - S.No. 266/3A - An extent of Ac 0:48½ Cents of Dry Land-belonged to JDR Bounded by
East: Land belonged to Meriikana palli Anusha
South : Government Donka
West: Land belonged to Ravu Narasimha Rao
North: Land belonged to Naarisetty Venkata Subbaiah & others
DHR Valve Rs 2,00,000/- per acra
Amin Value Rs 4,00,000/-
వేలం తేది: 06-03-2025
ఫర్దర్ హియరింగ్ : 13-03-2025

ఇట్లు
KOLLA NARENDRA KUMAR
ADVOCATE
PARCHUR - 523 169 ,
BAPATLA DISTRICT
Cell : 94406 38201

ఆర్డర్ 21 రూల్ 35 నోటీసు

ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 109/17
OS No : 30/2000

పువ్వాడ చిరంజీవి(డైడ్)మరియు ఇతరులు..DHRs

వర్సెస్

గల్లా రవణమ్మ (డైడ్)మరియు ఇతరులు ...JDRs

To

JDR4) ఆకుల సుబ్బులు W/o, ప్లాట్ నెంబర్ 302, హిమాన్సి నిలయం , సమతా నగర్ 1st లైన్ ఒంగోలు
JDR5) ఆకుల పద్మావతి W/o సాంబశివరావు, వయసు 50 సం. డోర్ నెం.37-1-169(A) విజయరాఘవరావు హాస్పిటల్ వెనుక, యాదవుల బజారు, ఒంగోలు,
JDR6) గండ్ల లక్ష్మి W/o శ్రీనివాసరావు వయసు 45 సం. C/o సాంబశివరావు డోర్ నెం.37-1-169(A) విజయరాఘవరావు హాస్పిటల్ వెనుక, యాదవుల బజారు, ఒంగోలు
JDR7) గాండ్ల హరిప్రియ D/o లేటు శ్రీనివాసరావు వయసు 25 సం.C/o సాంబశివరావు డోర్ నెం. 37-1-169(A) విజయరాఘవరావు హాస్పిటల్ వెనుక, యాదవుల బజారు, ఒంగోలు.
JDR8) గాండ్ల శ్రావణి వయసు 23 సం.D/o లేటు శ్రీనివాసరావు C/o సాంబశివరావు, డోర్ నెం. 37-1-169(A) విజయరాఘవరావు హాస్పిటల్ వెనుక, యాదవుల బజారు, ఒంగోలు.

పైనెంబర్ EPలో DHRలు EP దాఖలా ఆస్తిని వారి పేరిట రిజిస్టర్ చేయించమని పై కోర్టులో EP దాఖలు చేసిమీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను మీకు జారీ కానందున కోర్టు వారు మీనోటీసు నిమిత్తం తేదీ : 04-03-2025కు వాయిదా వేసియున్నారు ఆరోజు ఉదయం 10.30 గం.మీరు స్వయంగా గాని లేదా మీలాయరు ద్వారా కానీ పైకోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను లేనియెడల మీ పరోక్షంగా తీర్మానించ బడునని తెలియజేయడమైనది

// కోర్టు వారిఉత్తర్వుల మేరకు //

ఇట్లు
కరవది రాఘవరావు
DHR తరపు న్యాయవాది
ఒంగోలు

పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించండి

ప్రజాశక్తి-నిజాంపట్నం

పట్టభద్రులందరూ నిజాయితీగా ఉండే పిడిఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుకు 1వ ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ప్రజాసంఘాలు ప్రచారం రైతుసంఘం నాయకులు పి నరసింహారావు పిలుపు నిజాంపట్నం మండలం పరిధిలో ప్రచారం అనంతరం సమావేశంలో పి నరసింహరావు మాట్లాడుతూ లక్ష్మణరావు ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల్లో వివిధ ప్రజాసమస్యలపై నిరంతరం ఉద్యమాల్లో ఉంటున్నారని తెలిపారు. ఎమ్మెల్సీగా శాసనమండలి సమావేశాల్లో రైతాంగ సమస్యలు, వ్యవసాయ సమస్యల మీద నిరంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రత్యేకంగా చర్చించేలాగా విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, పెన్షనర్స్, వ్యవసాయ కూలీలు, రైతాంగం సమస్యలపై పిడిఎఫ్ చేస్తున్న కృషిని పట్టభద్రులందరూ గమనించాలని కోరారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులకు కేటాయించిన స్థానాల్లో రాజకీయ పార్టీలు జొరబడటం ద్వారా ప్రజల హక్కులు హరించబడతాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల గొంతుక శాసనమండలిలో వినిపించాలంటే లక్ష్మణరావు గెలుపు అవసరమని అన్నారు. 27వ తేదీ జరుగుతున్న శాసనమండలి పోలింగ్‌లో కెఎస్ లక్ష్మణరావుకు ఒకటో ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మండలంలో గ్రాడ్యుయేట్ ఓటర్లని కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, ప్రజాసంఘాల నాయకులు ఎన్ బాబురావు, కే ఆనంద్, బి రత్నరాజు, కే సాయిప్రసాద్, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-చీరాల

ప్రింటింగ్ రంగంలో ప్రత్యక్షంగా పరోక్షంగా ఎందరికో ఉపాధి కల్పించిన ఘనత ప్రింటింగ్ పితామహుడు జోహన్నస్ గుటెన్ బర్గ్‌కే దక్కిందని ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నక్కల శ్రీనివాసరావు అన్నారు. ప్రింటింగ్ పితామహుడు జోహన్నస్ గుటెన్ బర్గ్ జయంతిని పురస్కరించుకొని ప్రింటర్స్ డే వేడుకలను సోమవారం చీరాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆల్ టైం డిజిటల్స్ వద్ద ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ ప్రింటర్స్, డిటిపి ఆపరేటర్లు, డిజైనర్లు పాల్గొని ప్రింటర్స్‌డే జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రచయిత, వ్యాఖ్యాత శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ అక్షరాలను పేపర్లపై వచ్చేందుకు ఒక యంత్రాన్ని కనిపెట్టిన జోహన్నస్ గుటెన్ బర్గ్ మహనీయుడని అన్నారు. అనంతరం ఎంతోకాలంగా సేవలు అందిస్తున్న సీనియర్ ప్రింటర్ తాండవ కృష్ణను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నక్కలా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రామ్మోహన్‌రావు, కోశాధికారి నాగేశ్వరరావు, సెక్రటరీ సునీత ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనిట్ల నిర్వాహకులు, డిటిపి ఆపరేటర్లు పాల్గొన్నారు.

బీసీల హక్కుల సాధనకు కృషి చేస్తాం

ప్రజాశక్తి-నిజాంపట్నం

బీసీలను చైతన్యం చేసి వారి హక్కుల సాధన కోసం ఎప్పుడు కృషి చేస్తామని బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా యువజన అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు, జిల్లా జాయింట్ సెక్రెటరీ బడుగు శివ రాకేష్ సంయుక్తంగా తెలిపారు. సోమవారం నిజాంపట్నంలో వారు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో త్వరలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలో బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసే దిశగా అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు. జిల్లాలో బీసీల సమస్యల పరిష్కారానికి, బీసీల అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నిజాంపట్నం మండల యువజన అధ్యక్షుడు గాలి రాజు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంచుదాం

జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం బాపట్ల జిల్లాలో పెంచడానికి సచివాలయాల స్థాయిలో సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఉద్యాన పంటల సాగుపై అనుబంధ శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ప్రధానంగా మిర్చి, పసుపు, అరటి, కూరగాయలు, బొప్పాయి పంటలు సాగుతున్నాయన్నారు. ఇప్పటికే 50,965 ఎకరాలలో సుమారు 45 వేల మంది రైతులు ఉద్యాన పంటలను సాగు చేస్తున్నట్లు వివరించారు. తీర ప్రాంతాలలో పూల మొక్కలు విస్తారంగా సాగు అవుతున్నాయన్నారు. ప్రస్తుతం 15 రకాల పంటలు సాగు చేస్తుండగా వాటి సంఖ్య మరింత పెరగాలన్నారు. ఉద్యాన పంటలు ఎన్ని ఎకరాలలో సాగుతుంది, సొంత భూమి ఉన్న రైతుల సంఖ్య, కౌలు రైతుల సంఖ్య, భూమి వివరాలు సేకరించాల్సి ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సచివాలయాల స్థాయిలో 4.50 లక్షల కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. సమగ్ర సమాచారం కోసం క్షేత్రస్థాయిలో ఇంటింటా సర్వే చేయాలన్నారు. ఉద్యాన పంటలు సాగు చేస్తున్న వారిని గుర్తించి, వారికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచాలన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకునేలా రైతులకు శిక్షణ ఇవ్వాలన్నారు. పంట దిగుబడి రాగానే వారి ఉత్పత్తులను విక్రయించుకోవడానికి మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. మార్కెటింగ్ శాఖ, సహకార శాఖ, డిఆర్‌డిఏ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

జిల్లా అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

హోల్‌సేల్ వ్యాపారికి రైతులను అనుసంధానించడం, ఆన్‌లైన్ వ్యాపారాలపై శిక్షణ ఇప్పించాలన్నారు.

ఉద్యాన పంటలు సాగు చేసే రైతులందరినీ రైతు ఉత్పత్తి సంఘాలలోకి సభ్యులుగా చేర్చాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా ఉద్యాన పంటలు సాగు చేసే ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన రైతులను గుర్తించి వారికి మెలకువలను నేర్పాలన్నారు. సంస్థాగత నిర్మాణం కోసం అధికారులు తమ వంతు సహకారం అందించాలన్నారు. డ్వామా శాఖ అధికారులు ఉపాధి హామీ పథకం అనుసంధానంతో పంటల సాగు పెంచాలన్నారు. ఉన్నతి పథకాన్ని వారికి వర్తింప చేయాలన్నారు. పంటల సాగులో ప్రోత్సాహానికి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలన్నిటిని వారికి వర్తింపచేయాలన్నారు. రుణాల పంపిణీతో వారికి ఆర్థిక చేయూత అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా సహకరించాలన్నారు. అంతిమంగా ఉద్యాన పంటల సాగు, ఉత్పత్తులు మరింత పెరిగేలా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ ఏడి జె జెన్నమ్మ, డ్వామా పీడీ విజయలక్ష్మి, డిఆర్డిఏ పిడి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో వరికూటి అశోక్‌బాబు

ప్రజాశక్తి-వేమూరు

మహాశివరాత్రి సందర్భంగా చుండూరు మండల పరిధిలోని వేటపాలెం గ్రామంలో కొలువైయున్న శ్రీ బాల కోటేశ్వరస్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ తరుణంలో, కనుల పండువగా నిర్వహించే ఈ ఉత్సవాలకు సోమవారం వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ బాల కోటేశ్వరస్వామి వారిని దర్శించుకుని ఉత్సవాలను తిలకించాలని పలువురు నాయకులు అశోక్ బాబును కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో పోలూరు కార్తీక్‌రెడ్డి, భవనం కృష్ణారెడ్డి, మోదుగుల శివారెడ్డి, పవన్‌రెడ్డి, మోదుగుల హిమవంత్ రెడ్డ్, యశ్వంత్, నాగేశ్వరరావు, విష్ణువర్ధన్‌రెడ్డి తదిరులు ఉన్నారు.

నియమావళిని ఉల్లంఘించిన సబ్ రిజిస్ట్రార్

- పీవీ పాలెం ఎస్ఆర్ఓ ఆఫీసులో తొలగించని సీఎం డిప్యూటీ సీఎం చిత్రపటాలు

- విమర్శలకు దారితీస్తున్న సబ్ రిజిస్ట్రార్ వ్యవహార శైలి

ప్రజాశక్తి-బాపట్ల / కర్లపాలెం

ఎవరేమనుకుంటే నాకేమి? నేనింతే! అన్నట్టుగా ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తున్న పిట్టలవానిపాలెం సబ్ రిజిస్ట్రార్ వ్యవహార శైలి విమర్శలకు దారి తీస్తోంది. ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో పిట్టలవానిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గోడకు తగిలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను తొలగించలేదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంది కదా ఆ చిత్రపటాలను ఎందుకు తొలగించలేదని ప్రజలు ప్రశ్నిస్తే 'నా ఇష్టమండి, మీరెవరు చెప్పటానికి? నా ఇష్టం అయితే తొలగిస్తా.. లేకపోతే లేదు' అంటూ సబ్ రిజిస్ట్రార్ దురుసుగా సమాధానమిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని మంతెనవారిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం (పిట్టలవానిపాలెంలో నిర్వహణ) సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది ఇవేమీ తమకు పట్టవు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటం, డిప్యూటీ

పిట్టలవానిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దర్శనమిస్తున్న చంద్రబాబు పవన్ చిత్రపటాలు

సీఎం పవన్ కళ్యాణ్ ఇద్దరి చిత్రపటాలు సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ వెనక ఉన్న గోడపై ప్రత్యక్షంగా దర్శనమిస్తున్నాయి. వీటిని చూసిన ప్రజలు 'ఇక్కడ ఎన్నికల కోడ్ వర్తించదా?' అని చర్చించుకుంటున్నారు. అంతా నా ఇష్టం అన్నట్లుగా వ్యవహరిస్తున్న సబ్ రిజిస్ట్రార్ తీరుపై మండల ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రైతు సుబ్బారెడ్డి మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

విద్యుదాఘాతంతో రైతు మృతి

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం మండలం తిమ్మారెడ్డిపాలెం సమీపంలో మిర్చి పొలంలో బోరు స్విచ్ వేస్తుండగా కొత్త నందాయపాలేనికి చెందిన రైతు సుబ్బారెడ్డి(40) సోమవారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు ఎస్ఐ రవీంద్ర తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఓటు వేయడం సామాజిక బాధ్యత

ప్రజాశక్తి-బాపట్ల

ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌లో పాల్గొని ఓటు హక్కు పొందిన పట్టభద్రులైన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్, స్వీప్ నోడల్ అధికారి పద్మ పిలుపునిచ్చారు. సోమవారం స్వీప్, ఎన్నికల నిఘా వేదిక ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య ర్యాలీ నిర్వహించారు. పద్మ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని ఆమె చెప్పారు. ఎన్నికల నిఘా వేదిక జిల్లా కన్వీనర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగంలో చిన్న పొరపాటు చేసినా, ఓట్లు మురిగిపోయే ప్రమాదం ఉందన్నారు.

ఓటర్లు తమ ప్రథమ ప్రాధాన్యతా ఓటును తప్పనిసరిగా వినియోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ ఇంజనీరిం గ్ కళాశాల అధ్యాపకులు ఆచార్య రవిబాబు, విజయ కుమార్, అశోక్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక అలెవెన్స్

ప్రజాశక్తి-కర్లపాలెం

ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రత్యేక అలెవెన్స్ ఇస్తున్నారని సహిత విద్య సమన్వయకర్త ఎం జోష్న అన్నారు. సోమవారం కర్లపాలెం మండలం ఇందిరా నగర్‌లో వున్న భవిత సెంటర్‌ను సమగ్ర శిక్ష నుంచి సహిత విద్య సమన్వయకర్త ఎం జోష్న, మండల విద్య శాఖాధికారి టియు మనోరంజని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు నాలుగు రకాల ఎలెవెన్స్‌లు ఇచ్చామన్నారు. బాలిక స్టయిపెండ్ కింద సంవత్సరానికి రూ.2 వేలు అదేవిధంగా ఎస్కార్ట్, ట్రాన్స్‌పోర్ట్, హోంబెస్ట్ కింద సంవత్సరానికి రూ.3 వేలు తల్లుల ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. అదేవిధంగా మనోరంజని మాట్లాడుతూ భవిత సెంటర్ వలన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు చాలా ఉపయోగం ఉందని ఇక్కడ ఉపాధ్యాయులు ప్రత్యేక విద్యలో శిక్షణ ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భవిత ఉపాధ్యాయులు ఎన్ లక్ష్మీప్రసన్న, సిహెచ్ చందన, ఆయా సుజాత తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంపై కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అవయవదానంపై అవగాహన

ప్రజాశక్తి-అద్దంకి

అవయవ దానం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పట్టణ ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రోడ్డులోని కేర్ అండ్ క్యూర్ హెూమియో స్పోర్ట్స్‌లో ప్రకాశం అవయవ దాన ప్రోత్సాహ ఐక్యవేదిక ఒంగోలు, అద్దంకి పట్టణ ప్రజాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రిమ్స్ వైద్యశాల జిల్లా ఆరోగ్య విస్తరణాధికారి జి నాగేశ్వరరావు మాట్లాడుతూ మరణించిన తర్వాత అవయవాలు, శరీరం మట్టిపాలు అయ్యే కంటే మరొకరికి ఇచ్చి మరలా జీవించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ తాము అవగాహన కల్పించుకొని కుటుంబ సభ్యులకు అవగాహనతో అందరూ కలిసి ముందుకు నడిస్తే ఇది ఎంతో పరోపకారంతో కూడిన సేవా కార్యక్రమం అని అన్నారు. హోమియోపతి వైద్యులు కావూరి రఘు చందు మాట్లాడుతూ ఈ అవయవదాన, శరీరదాన కార్యక్రమంలో పాల్గొనేందుకు యువతీ యువకుల్లో అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, కాటూరి వెంకట నరసయ్య, పి రాజ్యలక్ష్మి, బోయపాటి రవి, రాచమల్లు శివ ఆంజనేయులు, ఎల్ చంద్రశేఖర్, దేవరపు గంగాధర, పిసిహెచ్ కోటయ్య, కే అనిల్ కుమార్ సూరి, బోడపాటి హనుమంతరావు, ఎం శాంతిప్రియ, మాగంటి శివ నాగేశ్వరరావు, హనుమంతరావు, ఎర్రయ్య పాల్గొన్నారు.

పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే కొండయ్య

100 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చీరాల

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంగా సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం లో పెద్దఎత్తున పార్టీలో చేరికల కార్యక్రమం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, వేటపాలెం ఎక్స్ సర్పంచ్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య 100 కుటుంబాల వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజాసేవకు అన్ని వేళలా కట్టుబడి ఉందని అన్నారు. ప్రజల మద్దతుతో పార్టీలో మరింత నూతన ఉత్సాహం రావటంతో మరింతగా బాధ్యత పెరిగింది అన్నారు. కావున అందరూ సమిష్టిగా పార్టీ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా కలిసి పనిచేసి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వీల్ చైర్ అందజేత

ప్రజాశక్తి-అద్దంకి: అద్దంకి రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ వారి ఆధ్వర్యంలో, రొటేరియన్ గోరంట్ల లక్ష్మీనారాయణ మాస్టర్ జ్ఞాపకార్థం, వారి కుమారుడు వంశీ సౌజన్యంతో సమకూర్చిన 'వీల్ చైర్'ను 'గాజులపాలెం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ రోగుల వినియో గార్థమై వైద్యాధికారి డాక్టర్ గొట్టిపాటి జయసింహకు అంద చేశారు. వైద్యాధికారి జయసింహ మాట్లాడుతూ రోటరీ వారు గతంలో కూడా తమ సెంటర్‌కు అవసరమైన ఫర్నిచర్ ఇచ్చారని, ఇప్పుడు వీల్ చైర్ ఇచ్చినందుకు రోటరీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, ఊటుకూరు రామకోటేశ్వరరావు, అన్నంగి సుబ్బారావు, అంజాద్‌బాషా, గోరంట్ల వంశీ, పీహెచ్‌సి సిబ్బంది బాబు ఉన్నారు.

కూటమి అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి

భయంతో తప్పుడు ఆరోపణలు: రమాదేవి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ విజయం నల్లేరుపై నడక అనుకున్న తెలుగుదేశం పార్టీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, వ్యూహాత్మకంగా తప్పుడు ప్రచారాన్ని ప్రణాళికాబద్ధంగా చేస్తున్నారని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి అన్నారు. సోమవారం చెరుకుపల్లిలో ఆమె మాట్లాడుతూ తమ విజయం అంత సులభం కాదని గ్రహించి పిడిఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని గ్రహించి పలువురు బహిరంగంగా లక్ష్మణరావుకు మద్దతు ప్రకటిస్తున్నారని అన్నారు. లక్ష్మణరావుపై గెలుపు కోసం డబ్బులు, బెదిరింపులు, పోలింగ్ బూత్‌ల స్వాధీనం, రిగ్గింగ్‌లతో గెలవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులతో ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అనే ధోరణితో

సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి

వ్యవహరిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పిలు ఈ విషయంపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. గత ప్రభుత్వ నిర్బంధ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా 136 స్థానాలలో విజయాన్ని కట్టబెడితే మరొక స్థానం కోసం ప్రజల స్వచ్ఛంద నిర్ణయానికి వదిలేయకుండా బెదిరింపు ధోరణితో వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. ఎన్నికల రోజున జిల్లా కలెక్టర్, ఎస్పి, ఉన్నతాధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఎన్నికలు జరిగే 27వ తేదీన సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు నాయకులు కే శరత్, సూర్యనారాయణ రెడ్డి, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో సిఐటియు నాయకులు కే శరత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు గ్రామాలలో పర్యటించి కేఎస్ లక్ష్మణరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గూడవల్లి, కావూరు డాక్టస్ సంస్థలలో ప్రచారం నిర్వహించారు.

కట్టుదిట్టంగా ఇంటర్ పరీక్షలు

బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష నిర్వహణపై వీక్షణ సమావేశం ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో 36 సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు మొత్తం 19,219 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. మొదటిరోజు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష, రెండోరోజు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థికి ఉదయం 8.30 గంటలకు పరీక్షా కేంద్రంలో ప్రవేశానికి అవకాశం కల్పించాలని అన్నారు. 9 గంటల తర్వాత ఎవరినీ పరీక్షా కేంద్రంలోకి అనుమతించరన్నారు. పరీక్షా కేంద్రం చుట్టుపక్కల మండల రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 144 సెక్షన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రానికి నిర్దేశించిన సెట్ పేపర్లు 1,2,3 అనేది ఆ రోజు ఉదయం ఇస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆ ప్రకారంగా సెట్ ప్రశ్నపత్రాలను తీసుకోవాలని ఆయన తెలిపారు. సందేహాలు ఉంటే డిఐఈఓతో సంప్రదించాలని చీఫ్ సూపరింటెండెంట్లకు ఆయన తెలిపారు. ప్రశ్నపత్రం విద్యార్థికి ఇచ్చిన తర్వాత ప్రశ్నాపత్రంపై హాల్ టికెట్ నెంబర్

వీక్షణ సమావేశంలో కలెక్టర్, జిల్లా అధికారులు

వేయించాలని ఆయన తెలిపారు. విద్యార్థులను ఇబ్బంది పెట్టకూడదని అన్నారు. పరీక్షలు సీసీ కెమెరా పర్యవేక్షణలో జరగాలన్నారు. ప్రతి పరీక్ష హాల్లో సీసీ కెమెరాలు ఉన్నాయో లేదో ముందుగా చూసుకోవాలన్నారు. ప్రశ్నాపత్రం బయటకు తీసేటప్పుడు చీఫ్ సూపరింటెండెంట్, శాఖ సిబ్బంది మాత్రమే ఉండాలన్నారు. ప్రశ్న పత్రాలను నేరుగా చీఫ్ సూపరింటెండెంట్, పరీక్షల సిబ్బంది మాత్రమే ఇన్విజిలేటర్లకు అందజేయాలన్నారు. నాన్ టీచింగ్ స్టాఫ్‌లో ఒక అటెండర్‌ను మాత్రమే వినియోగించుకోవాలన్నారు. ఇతర సిబ్బంది ఎవరూ పరీక్షా కేంద్రంలో ఉండకూడదన్నారు. పరీక్ష జరిగే హాల్‌కు చీఫ్ సూపరింటెండెంట్, డీఐఈవో తప్ప మరెవరు వెళ్లకూడదన్నారు. విద్యార్థులను 12 గంటల తర్వాత మాత్రమే బయటకు వెళ్లేందుకు అనుమతించాలన్నారు. పరీక్ష రాసేటప్పుడు ఓఎంఆర్ షీట్‌పై విద్యార్థి సంతకం చేయాలన్నారు. ఓఎంఆర్ షీట్‌పై ఇన్విజిలేటర్ సంతకం చేసేటప్పుడు విద్యార్థి డేటా ఉందో లేదో చూసుకుని సంతకం చేయాలన్నారు. ఓఎంఆర్ షీట్‌పై విద్యార్థి హాల్ టిక్కెట్ నెంబరు వేసిన తర్వాత వారి నుంచి హాల్ టికెట్‌ను ఇన్విజిలేటర్ తీసుకోవాలన్నారు. విద్యార్థి జవాబు పత్రం ఇచ్చిన తర్వాత మాత్రమే హాల్ టికెట్‌ను వారికి ఇవ్వాలన్నారు. పరీక్ష రాసేటప్పుడు విద్యార్థిని తొందరపెట్టకూడదని ఆయన తెలిపారు. డిఐఈఓ తప్పనిసరిగా ప్రశ్నపత్రం అకౌంట్ నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు అనుమతించబడవని ఆయన తెలిపారు. ఎవరి వద్దనైనా సెల్‌ఫోన్ ఉన్నట్లయితే దానికి పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్లదేనని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే నిబంధన మేరకు ఆయా రిజిస్టర్‌లలో నమోదు చేయాలన్నారు. మీడియా ప్రతినిధులకు పరీక్షా కేంద్రాలలోకి అనుమతి లేదన్నారు. అధికారులు ఎవరైనా పరీక్షా కేంద్రానికి వచ్చినట్లయితే వారి వివరాలను విజిటర్స్ రిజిస్టర్‌లో నమోదు చేయించాలని ఆయన తెలిపారు. జవాబు పత్రంలో 24 పేజీల బుక్ లెట్ ఉంటుందన్నారు. విద్యార్థికి బుక్‌లెట్ ఇచ్చినప్పుడు 24 పేజీలు ఉన్నాయో లేదో ఒకసారి చూసుకోవాలని ఆయన తెలిపారు. వాటిలో పేజీలు తక్కువగా ఉన్నా లేదా చిరిగినా వాటిని మార్చాలని అన్నారు. పేపర్ లీకేజ్ సమస్య రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి పి ఎర్రయ్య, సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ కోదండరాం, జిల్లా పరీక్షా కమిటీ మెంబర్ సిహెచ్ సతీష్‌బాబు, బిఎఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేషకుమారి, చీరాల ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపల్ స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 36 పరీక్షా కేంద్రాలు

ఇంటర్ పరీక్షకు హాజరు కానున్న 19,219 మంది విద్యార్థులు • డిఐఈఓ ఎర్రయ్య వెల్లడి

ప్రజాశక్తి-బాపట్ల

జిల్లాలో మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి పి ఎర్రయ్య తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలకు 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సోమ, మంగళవారాల్లో ప్రశ్న పత్రాలు ఆయా కేంద్రాల పరిధిలోని పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థులు 10,340, వృత్తి విద్య కోర్సు పరీక్షలకు 498 మంది విద్యార్థులు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 7,999 కాగా వృత్తి విద్యా కోర్సు పరీక్షలకు 382 మంది విద్యార్థులు ఈ పరీక్షలు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లించిన ప్రతి విద్యార్థికీ హాల్ టికెట్ తమ చరవాణి ద్వారా ఇంటర్మీడియట్ బోర్డు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సెల్ ఫోన్ ద్వారా వచ్చిన హాల్ టికెట్లను నెట్ సెంటర్ల ద్వారా తీసుకుని విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాలన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరిగే ఇంటర్ పరీక్షలకు ఉదయం 8:30కి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు వద్దకు చేరుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు చేరుకునే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఆయా ప్రాంతాలను బట్టి ఆర్టీసీ అధికారులతో సంప్రదించి సమయం సర్దుబాటు చేసినట్లు తెలిపారు. బాపట్లలో ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. సరస్వతి మెమోరియల్ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, శ్రీ సాయి జూనియర్ కళాశాల (విజయలక్ష్మి పురం), నారాయణ

పరీక్షా కేంద్రాలకు తరలిస్తున్న ఇంటర్ పరీక్ష పత్రాలు

జూనియర్ కళాశాల, బాపట్ల జూనియర్ కళాశాల, వెదుళ్లపల్లి ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు ఒక్కొక్క పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక అదనపు సూపరింటెండెంట్, ఒక్కొక్కరు చొప్పున డిపార్ట్‌మెంటల్ అధికారులకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. 450 మంది పరీక్షల ఇన్విజిలేటర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సదుపాయం కల్పించినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణపై సోమవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు తెలిపారు. కాన్ఫరెన్స్‌లో డిఐఈఓ తో పాటు బాపట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బెల్లంకొండ సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ..

కార్మికుల పోస్టుకార్డు ఉద్యమం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఆప్కాస్ రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించే ప్రక్రియను నిలుపుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పోస్ట్‌కార్డు ఉద్యమం చేపట్టారు. ఒంగోలు హెడ్ పోస్టు ఆఫీస్ వద్ద నుంచి సిఎంకు సోమవారం పోస్టు కార్డులు పంపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆప్కాస్‌తో గత నాలుగేళ్ల మున్సిపల్ కార్మికులుకు జీతాల సమస్య తలెత్తలేదన్నారు. దళారీలు లేనందున జీతాలు ప్రతి నెల ఒకటి, రెండు తేదీల్లో కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు గుర్తు చేశారు. జీతాలలో ఎలాంటి కోతలు లేవని తెలిపారు. పిఎఫ్, ఇఎస్ఐ లాంటి సమస్యలు కూడా ఉత్పన్నం కాలేదని గుర్తు చేశారు. ఎలాంటి బెదిరింపులు కూడా లేవని తెలిపారు. రెగ్యులర్ చేయలేదని తెలిపారు. ఇప్పుడు ప్రైవేటు ఏజెన్సీలకు అవకాశం ఇస్తే ప్రతి నెల జీతాలు క్రమంగా ఇచ్చే పరిస్థితి ఉండదన్నారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ, వాటాలు కూడా సక్రమంగా చెల్లించరని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే మెరుగైన వేతనాలు ఇస్తామని, తీరా అధికారం చేపట్టిన తర్వాత ఆ హామీలు విస్మరించడం దారుణమన్నారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కోవిడ్ లాంటివిపత్కర పరిస్థితుల్లో కార్మికులు తమ ప్రాణాలు పణంగా పెట్టి విధులు నిర్వహించినట్లు తెలిపారు.అలాంటి కార్మికుల పట్ల ప్రభుత్వం వేధింపు చర్యలకు పాల్పడితే వారి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలకు సత్వరం పరిష్కారం చూపాలన్నారు. కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన మరో సారి ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకురాలు కె.సామ్రాజ్యం యు.కుమారి,కె. మోహన్ రావు, నగర కార్యదర్శి టి.విజయమ్మ,జి. నరసింహం, భారతి, ఆమని, అనిత, ప్రవీణ్, వై.రవి,ఎ ం.బాబు,బి.అ రుణ ,ఎస్.కోటేశ్వరరావు, దివ్య, కె.వంశీ తదితరులు పాల్గొన్నారు.

సిఎంకు పోస్టు కార్డులు పంపుతున్న కార్మికులు

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

పి-4 సర్వే వేగవంతం

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పి-4 సర్వే ను వేగవంతం చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులో అభివృద్ధి కార్యక్రమాలపై సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి1న పింఛన్ల పంపిణీ ఉంటుందన్నారు. రెండో తేదీ. ఆదివారం అయినందును ఈ సర్వేను ఈ వారం లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో సచివాలయ సిబ్బంది మరింత చురుకుగా పని చేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేసారు. పెన్షన్ల పంపిణీ, నగదు విషయంలో జాగ్రత్తగా ఉండాలని సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. లబ్ధిదారులతో నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే సహించబోనని స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఇ సర్వే మార్చి 15 నాటికి పూర్తి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వం అదనంగా ఇచ్చే ఆర్థిక సహాయంపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ల నిర్వహణ, తాగు నీటి ఫ్లోరినేషన్ విషయాలలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, జిల్లా పంచాయతీ అధికారి జి. వెంకట నాయుడు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. చిరంజీవి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్, జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.జోసఫ్ కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ బాలశంకరరావు, సిపిఒ డి. వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యాసంస్థల చైర్మన్ ఎవి. రమణారెడ్డి

'శ్రీ సరస్వతి' విద్యార్థికి ఆలిండియా ర్యాంకు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జెఈఈ మెయిన్స్(పేపర్-2) పరీక్షా ఫలితాలలో శ్రీ సరస్వతి విద్యా సంస్థ విద్యార్థి అఖిల భారత స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. ఆలిండియా ఎస్‌సి విభాగంలో కె.లోక్ క్రిటీ మొదటి స్థానంలో నిలిచి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి డిగ్రీ కళాశాలలో సోమ వారం ఏర్పాటు చేసిన పాత్రి కేయుల సమావేశంలో విద్యా సంస్థల చైర్మన్ ఎవి.రమణారెడ్డి మాట్లాడుతూ జెఈఈ మెయిన్స్ (పేపర్-2) పరీక్షా ఫలితాలలో శ్రీ సరస్వతి విద్యా సంస్థ విద్యార్థులు చరిత్ర సృష్టించారన్నారు. జె.లోక్ క్రిటీ 99.84 పర్సంటైల్‌తో ఎస్‌సి విభాగంలో ఆలిండియా ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. యన్. ఇంద్ర 99.62 పర్సంటైల్, జె. శ్రీనివాసాచారి 99,30 పర్సంటైల్, కె. గుణశేఖర్ రెడ్డి 99.22 పర్సంటైల్ అందు కున్నారన్నారు. 90 పర్సంటైల్ పైగా 22 మంది విద్యార్థులు, 85 పర్సంటైల్ పైగా 64 మంది విద్యార్థులు, 80 పర్సంటైల్ పైగా 112 మంది విద్యార్థులు అందుకున్నారన్నారు. ఆలిండియా స్థాయిలో శ్రీ సరస్వతి విద్యా సంస్థలకు గుర్తింపు తీసు కురావడానికి సహకరించిన విద్యా ర్థులకు, అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాసంస్థల డైరెక్టర్లు ఎ. గణేష్ రెడ్డి, ఎ.గంగా శంకర రెడ్డి, సిఇఒ ఎన్‌వి.సురేష్, డీన్స్, ప్రిన్సిపల్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంపై దాడులను తిప్పికొట్టాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె. మాబు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

మాట్లాడుతున్న ఎస్‌కె. మాబు

ప్రజాస్వామ్య ముసుగులో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ హిందుత్వ మతోన్మాద దాడులను తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం ముఖ్య కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోడీ దూకుడు పెంచినట్లు తెలిపారు. దేశ సర్వభౌమత్వానికి, రాజ్యాంగ పరిరక్షణకు. భంగం వాటిల్లేలా వ్యవహరిస్తున్నట్లు ఆరో పించారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నట్లు తెలిపారు. జాతి సమైక్యతకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు ప్రజాస్వామ్యంపై చేస్తున్న నిరంకుశదాడులకు వ్యతిరేకంగా పార్టీ యంత్రాంగం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. హిందుత్వ మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక ప్రజాస్వామ్య శక్తుల విశాల ఐక్యత కోసం పార్టీ కషి చేయాలన్నారు. ప్రజాస్వామిక హక్కులు ,పౌర హక్కుల పరిరక్షణకు ప్రజా పోరాటాలు నిర్మించాలన్నారు. మహిళలు ,దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు తమ హక్కుల కోసం చేస్తున్న ఉద్యమాలకు పార్టీ అండగా నిలబడాలని సూచించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర సంఘటన నిర్మాణం కోసం పార్టీ కషి చేయాలని పిలుపునిచ్చారు.నిత్యం ధరలపెరుగుదలతో ప్రజలు అల్లాడిపోతున్నట్లు తెలిపారు. గత మూడేళ్ల కాలంలో ఆహార వస్తువుల ధరలు 26 శాతం పెరిగినట్లు తెలిపారు. మందులు,పెట్రో ఉత్పత్తి ,ఎక్సైజ్ ధరలు అనేక రెట్లు పెరిగినట్లు తెలిపారు. పేదలకు ఇస్తున్న సబ్సిడీలపై కోతలు పెరిగినట్లు తెలిపారు. దీంతో వంట గ్యాస్, నిత్యావసరాల ధరలు పెరిగాయన్నారు. ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా వామపక్షాలు, లౌకిక శక్తులను కూడగట్టి ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్జీలను పరిశీలిస్తున్న తహశీల్దారు ఆంజనేయులు

సమస్యల పరిష్కారంలో ముందంజ

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రజల సమస్యల పరిష్కారంలో టంగుటూరు మండలం ముందంజలో ఉన్నట్లు తహశీల్దారు ఆంజనేయులు తెలిపారు. ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజలు విన్నవించిన సుమారు 625 అర్జీలు అత్యంత వేగవంతంగా జాయింట్ ఎల్‌పిఎంగా విభజించి సింగిల్ ఎల్‌పిఎంగా మార్చినట్లు తెలిపారు. ఇందులో 615 అర్జీలను పరిష్కరించినట్లు తెలిపారు. రైతుల యొక్క భూ సమస్యలు, మ్యూటిషన్ కోసం 95 మంది అర్జీలు దాఖలు చేసుకోగా వాటిని పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులలో 446 అర్జీలు రాగా , ఇప్పటికే 390 అర్జీలు పరిష్కరించినట్లు తెలిపారు. పెండింగ్ ఉన్న 60 అర్జీలు ఆర్‌ఒఆర్ విచారణలో ఉన్నట్లు తెలిపారు. వీటికి సంబంధించిన భూ సమస్యలు క్షుణ్ణంగా పరిశీలించి వాటిని కూడా వెంటనే పరిష్కరిస్తామని తహశీల్దారు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు మధ్యవర్తులను సంప్రదించకుండా నేరుగా తమ కార్యాలయంలో అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు జక్కంపూడి శ్రీనాథ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

108 ఉద్యోగుల పెండింగ్ సమస్యలు సత్వర పరిష్కారం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. గ్రీవెన్స్‌లో యూనియన్ నాయకులు కలెక్టర్ తమీమ్ అన్సారియాను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఏడాది నవంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరపున వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం మినిట్స్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒప్పందం పూర్తయి మూడు నెలలు కావస్తున్నా సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు. అత్యవసర కేసుల విషయంలో గోల్డెన్ టవర్ కాన్సెప్‌ను పరిగణలోకి తీసు కోవాలన్నారు. మండలానికి ఒక అంబులెన్స్ కేటాయించి నందున 2020 జులై నుంచి సర్వీస్ పరిగణలో తీసుకుని గ్రాట్యూటీ అమలు అయ్యేలా చూడాలన్నారు. మూడున్నర సంవత్సరాలలోపు ఐదు సంవత్సరాల పైబడి,10 సంవత్సరాల లోపు 10 సంవత్సరాల పైబడి సర్వీసు పూర్తి చేసిన వారికి 15 సంవత్సరాల పైబడి చేసిన వారికి నాలుగవ స్లాబును ఆర్ ఎఫ్‌పిలో అమలు చేయాలన్నారు. నాలుగున్నర సంవత్సరాలు, 10,15 సంవత్సరాలు పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి స్లాబ్ అప్ గ్రీడేషన్ అమలు చేయాలన్నారు. మినిట్స్ లో పొందుపరచిన విధంగా 108 వాహనంలో పనిచేస్తున్న ఇఎంటిలకు, పైలెట్లకు వెయిటేజీ మార్కులు ఇచ్చేలా ప్రభుత్వం జీవో విడుదల చేసి అమలు చేయాలన్నారు. 108 అంబులెన్స్‌లో పనిచేస్తున్న ఇఎంటి మరియు పైలెట్లకు అందుతున్న రిలీవింగ్ బిల్లు అలవెన్స్ లు,హెల్త్ ఇన్సూరెన్స్‌లు, యాక్సిడెంట్ బిల్స్, సహజ మరణానికి ఇన్సూరెన్స్ పదిలక్షలు ఇవ్వాలన్నారు. 108 అంబులెన్స్ ఆర్‌ఎఫ్‌పి లో ఒక్కొక్క వాహనానికి 2.4 రేషియో కాకుండా 2.5 రేషియోలో మార్పు చేసి సిబ్బందిని నియమించుకోవాలని నిబంధనను ఆర్‌ఎఫ్‌పీలో చేర్చాలని కోరారు. 9 అంశాలతో కూడిన మినిట్స్ కాపీని జిల్లా కలెక్టర్‌ ,ఆరోగ్యశ్రీ డిసికి అంజదేశారు. ఈ కార్యక్రమం లో ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దర్గా మస్తాన్ వలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి వి. గాలి రెడ్డి, ట్రెజరర్ కె.ఆదాం ఒంగోలు డివిజన్ ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్ ఒంగోలు డివిజన్ ఇఎంటిలు జి .గంగాధర్, ఎస్ పవన్ కుమార్, పొదిలి డివిజన్ పైలెట్లు బి. శ్రీనివాసులు, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

శాసన సభకు హాజరైన బూచేపల్లి శివప్రసాదరెడ్డి

శాసన సభలో 'బూచేపల్లి'

ప్రజాశక్తి-దర్శి
స్థానిక ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో కలిసి అసెంబ్లీకి వెళ్లారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీకి వెళ్లారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి ఎన్ శ్రీనివాసరావు

మార్క్ ఫెడ్ ద్వారా కందులు కొనుగోలు

ప్రజాశక్తి-తాళ్లూరు
ఏపి మార్క్‌ఫెడ్, సాఫెర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం కనీస మద్దతు ధరపై కందుల కొనుగోలు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి ఎన్ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని తూర్పుగంగవరం, నాగంబొట్లపాలెం పిఏసిఎస్ సొసైటీ పరిధిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, రైతుల వద్ద నుండి మాత్రమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తారని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు కల్గిన కందులను మాత్రమే కొనుగోలు చేస్తారని తెలిపారు. రైతు బ్యాంకు ఖాతాలకు వెంటనే చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. కనీసమద్దతు ధర కందులకు రూ.7550 అని తెలిపారు. ఎఒ బి ప్రసాదరావు మాట్లాడుతూ కందుల నాణ్యతా ప్రమాణాలు పాటించాలని చెప్పారు. మట్టి పదార్ధాలు, కల్తీ గింజలు, దెబ్బతిన్నగింజలు, రంగు మారిన, విరిగిన గింజలు, ముడత గింజలు, పరిపక్వత లేని గింజలు, పురుగు పట్టిన గింజలు, తేమశాతంను పరిగణలోనికి తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ ఎం శ్రీనివాసనాయక్, సొసైటీ సిఇఒ ఎస్ శ్రీనివాసరెడ్డి, విఎఎ వెంకటసుమ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెలుగు కోఆర్డినేటర్ వసుంధరదేవి

పాత రుణం చెల్లిస్తేనే కొత్తరుణం

ప్రజాశక్తి-దర్శి
గ్రామాల్లో వెలుగులో పనిచేస్తున్న సహాయకులు త్వరిత గతిన పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వసుంధరదేవి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం సుల్తాన్ రజియా అధ్యక్షతన గ్రామ సహాయకులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెలుగు, పొదుపు, సంఘాల గ్రూపుల్లో రుణాల రికవరీలు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అన్నారు. తీసుకున్న రుణాలు తిరిగి చెల్లిస్తే మరింత ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. మహిళల స్వయం ఉపాధికి తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం యూనియన్ బ్యాంక్ డివిజనల్ కార్యాలయం అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ రుణాలు కావాలనుకునేవారు పెండింగ్‌లో ఉన్న గ్రూపులు చెల్లిస్తే వెంటనే రుణాలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో సీసీలు పనిబాబు, కోటేశ్వరమ్మ, కోటమ్మ, విఓఎలు పాల్గొన్నారు.

రాగితీగ చోరీ కేసులో నిందితులు అరెస్టు

మాట్లాడుతున్న డిఎస్‌పి బి లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-దర్శి
తొమ్మిది మండలాల్లో ఆరుగురు ముద్దాయిలు 72 ట్రాన్స్‌ఫార్మాలు పగలగొట్టి 585 కేజీల రాగి తీగను దొంగలించిన కేసులో ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ బి లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముండ్లమూరు, బల్లికురవ, అద్దంకి, తర్లుపాడు, తాళ్లూరు, దర్శి, కొనకనమిట్ల, పెద్దారవీడు, కొరిశపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో 23 నేరాలు ఆరుగురు ముద్దాయిలు చేశారన్నారు. ముద్దాయిలు దేవరకొండ శేషారావు, పొన్నర్సు వేణుగోపాలు, ఇట్లా దుర్గాప్రసాద్, గరికపాటి ఆంజనేయులు, ఇట్లా శ్రీకాంత్, నాలి అల్లూరయ్య కలిసి ట్రాన్స్‌పారాలు పగలగొట్టి 585 కేజీల రాగి తీగను దొంగలించినట్లు తెలిపారు. ఎస్పీఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సిఐ వై రామారావు పర్యవేక్షణలో ముండ్లమూరు, తాళ్లూరు, దర్శి ఎస్ఐలు వై నాగరాజు, మల్లికార్జున, ఎం మురళీ నేరస్తులను పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐలను, సిబ్బందిని ఎస్పీతో పాటు డిఎస్పీ లక్ష్మీనారాయణలు అభినందించారు.

పోలిచెర్ల వారి వివాహ వేడుకల్లో 'దద్దాల'

ఆశీర్వదిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

ప్రజాశక్తి-సిఎస్.పురం
మండలంలోని అరివేముల గ్రామానికి చెందిన పోలిచెర్ల నాయబ్‌రసూల్, గౌస్‌బి ద్వితీయ కుమారుడు పోలిచెర్ల ఖాజా హుసేన్ వివాహ వేడుకలో వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్ పాల్గొని ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ సన్నపురెడ్డి ప్రకాష్‌రెడ్డి, మైనారిటీసెల్ అధ్యక్షులు షేక్ గయాజ్, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సర్పంచ్ బొట్ల చిరంజీవి, ఎంపీటీసీ షేక్ అబ్బుల్, షేక్ మహమ్మద్, హుస్సేన్, మాజీ సర్పంచ్ గోప్పిశెట్టి శ్రీను, మేడిబోయిన రమణయ్య, బీరం చిన్నపుల్లారెడ్డి, మునగాల ఈశ్వరయ్య, పులిమి ఆదినారాయణ, కేతనబోయిన శ్రీనివాసులు, సంగటి భాస్కర్, దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి, ఈర్ల శ్రీను, కంటూ కేశవ, మోటు పాల్గొన్నారు.

చిన్నారికి ఆశీర్వాదం

వేడుకలకు హాజరైన అధికారులు, నాయకులు

ప్రజాశక్తి-కొనకనమిట్ల
మండలంలోని ఎదుగురాళ్లపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పందిటి యోసేబు, రాణి మనవరాలు కెరీన్ పుష్పాలంకరణ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తొలుత డాక్టర్, రెవరెండ్ పాస్టర్ గొంగటి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో వాక్యోపదేశం చేశారు. వేడుకలకు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై యలకపాటి రవి, అనూష కుమార్తె కెరీన్‌కు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పొదిలి మండలం ఉప్పుగుండూరవారిపాలెం పశువైద్యాధికారి డాక్టర్ మంచికల మణిశేఖర్, మర్రాపురం సర్వేయర్ సంజీవయ్య, మాజీ ఎంపీటీసీ ఎంసిహెచ్ కోటేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు పివి కొండయ్య, వద్దిమడుగు మాజీ ఎంపిటిసి గూడూరి దేవదాస్, ఎదురాళ్లపాడు, తువ్వపాడు మాజీ సర్పంచ్‌లు కుర్రా పోలయ్య, పందిటి కళావతి, నాయకులు చింతకుంట్ల యోబు, పి రంగయ్య, బి ఆంథోని, వెలుగొండయ్య, ప్రసాద్, కోలా రవికుమార్, యద్దనపూడి చిన్నవిలయం పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు

బహుమతులు అందజేస్తున్న సిఐ ఎం భీమానాయక్

ప్రజాశక్తి - పామూరు
ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివితే ర్యాంకులు, మంచి ఫలితాలు సాధించగలరని సిఐ భీమా నాయక్ విద్యార్థులకు సూచించారు. ఎస్‌వి జూనియర్, డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫేర్వెల్ డే కార్యక్రమం అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాంకులు సంపాదించి కాలేజీకి, తల్లి, దండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని చెప్పారు. ప్రతి విద్యార్థి విలువలతో ఉండాలని చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. సభ అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మీసాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-దర్శి
స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల్లో రానున్న విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ మాధవరావు గురువారం తెలిపారు. మార్చి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఏప్రిల్ 6న ఆదివారం ప్రవేశపరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఐదవ తరగతి, పదో తరగతి సిలబస్ ఆధారంగా ప్రశ్నాపత్రం ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు 9493358538 నంబర్లో సంప్రదించాలన్నారు.

రోడ్లకు మహర్దశ : లక్ష్మి

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి
నియోజకవర్గంలో ఆర్అండ్‌బి, పంచాయతీ రహదారులు అభివృద్ధి చేయనున్నారు. ప్రభుత్వం నుండి సమగ్ర అంచనాలు రూపొందించాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు అందాయి. ఈ సందర్భంగా టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రోడ్లను పట్టించుకోకుండా ప్రజలకు నరకం చూపించారని అన్నారు. ఎనిమిది నెలల కూటమి పాలనలో మనం గ్రామీణ రోడ్లను పూర్తి చేసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో రూ.15కోట్లతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. మరో రూ.8కోట్లతో ప్రధాన రహదారుల్లో మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. కురిచేడు-దొనకొండ ఆర్అండ్‌బి ప్రధాన రహదారి విస్తరణ పనులను గుర్తించాలని కోరిన మీదట అంచనాలు రూపొందించాలని ఆదేశాలు ఇచినట్లు తెలిపారు. కురిచేడు, దొనకొండ రోడ్డు రూ.25 కోట్లతో ప్రాథమిక అంచనాలు పంపామని, అయితే డీటెయిల్ అంచనాలు రూపొందించాలని కోరారన్నారు. గ్రామీణ రోడ్లైన తాళ్లూరు మండలంలోని శివరాంపురం - తూర్పుగంగవరం, తాళ్లూరు - గుంటిగంగ, తాళ్లూరు - కుంకుపాడు, ముండ్లమూరు మండలంలో ఇదరా - వేముల వయా కొమ్మవరం, కురిచేడు మండలంలో ఎన్ఎస్‌పి అగ్రహారం - బోధనంపాడు, దొనకొండ మండలంలో రుద్రసముద్రం - పోచేపల్లి, దొనకొండ - రాయవరం ఆర్అండ్‌బి రోడ్ టూ కట్టకిందపల్లి వయా మల్లంపేట, దర్శి మండలంలో చందలూరు - అబ్బాయిపాలెం రోడ్లకు రూ.35కోట్లు అవసరం అవుతాయని తెలిపారు. వీటిని కూడా పూర్తి చేసుకునేందుకు నివేదికలు రూపొందించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు రావడం దర్శి ప్రాంతం అభివృద్ధికి నిదర్శనం అన్నారు. త్వరలో కార్యరూపం దాల్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం

పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన చిన్నారి

ప్రజాశక్తి-తాళ్లూరు
మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న పోలంరెడ్డి జోషిక సాయిశ్రీ 8వ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో 8 మొక్కలు సోమవారం నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తమ పుట్టినరోజున పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పెంచి పెద్ద చేసి పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించాలని అన్నారు. రిటైర్డ్ సోషల్ మాస్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ ఆలోచన చేయకుండా మొక్కలు పెంచండి ఆలోచించి మొక్కలు తుంచండి అని సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో కొమ్మినేని శేషు, పోలంరెడ్డి సుబ్బారెడ్డి, పద్మావతి పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.1,37,916

ప్రజాశక్తి-సిఎస్.పురం
మిట్టపాలెం నారాయణస్వామి ఆదివారం ఆదాయం రూ.1,37,916 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహకాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. టికెట్ల ద్వారా రూ.39,500, ప్రసాదాల ద్వారా రూ.26,130, శాశ్వత అన్నదానానికి రూ.31,670, ఇతర విరాళం రూ.40,616 వచ్చినట్లు తెలిపారు. ఇందులో శాశ్వత అన్నదానానికి పామూరు వాస్తవ్యులు గాజులపల్లి హేమేంద్ర రూ.11,001 అందజేశారు.

నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల పట్టణంలో నిరర్ధకంగా పడి ఉన్న కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులను అధికారులు గాలికి వదిలేశారు. బాపట్ల పట్టణంలో అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు ఆలనా పాలనకు నోచుకోక ఖాళీగా పడి ఉన్నాయి. బాపట్ల పురపాలక సంఘ పరిధిలో విలువైన స్థలాలు నిరుపయోగంగా పడిఉన్నా అధికారులకు ఏమాత్రం పట్టకపోవడంతో ప్రజల నుంచి తీవ్ర విమర్శ ఎదురవుతోంది. రైల్వేస్టేషన్ వద్ద కెనరా బ్యాంకుకు ఆనుకొని మున్సిపల్ కమిషనర్‌కు ఒక బంగ్లా, దానికి పక్కనే మున్సిపల్ ట్రావెలర్స్ బంగ్లా ఉండేది. ఆ రెండు భవనాలు శిథిలావస్థకు చేరడంతో కొన్ని దశాబ్దాల క్రితం వాటిని తొలగించారు. తర్వాత అక్కడ నిరుపయోగంగా ఉన్న విలువైన ఖాళీ స్థలాన్ని దేనికీ ఉపయోగించకుండా గాలికి వదిలేశారు. మున్సిపల్ అధికారులు సైతం దీన్ని పట్టించుకోకపోవడంతో మూలనపడి మూలుగుతున్న స్థలంపై అధికారులకు ఏమాత్రం పట్టకపోవడం పట్ల ప్రజలు విమర్శిస్తున్నారు. ఉప్పరపాలెం రైల్వే గేటు మార్గంలో బాలాసదనం పక్కనే ఒకప్పుడు తహశీల్దారు కార్యాలయానికి ఇక్కడ కొంత స్థలాన్ని కేటాయించారు. ఆ స్థలం దేనికి వినియోగించకపోవడంతో చెత్తమయంగా మారింది. దీని పక్కనే 1976లో ఏర్పాటు చేసిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భవనం నిరుపయోగంగా ఉంది. దీన్ని వినియోగించకపోవడంతో భవనం చుట్టూ చెట్లు పెరిగి చెత్తతో నిండి విషపురుగులకు నిలయంగా మారింది. అయితే ఆర్అండ్‌బి అతిథి గృహానికి వచ్చి పోయే జిల్లా ఉన్నతాధికారులకు ఈ మార్గంలో ఈ భవనం, పక్కనే ఉన్న ఖాళీ స్థలం దర్శనమిస్తూనే ఉంటాయి. అయినప్పటికీ వాటిని పట్టించుకోకపోవడం ప్రజల్లో విమర్శలకు తావి స్తోంది. అదేవిధంగా పట్టణంలో విశ్వబ్రాహ్మణ కాలనీలో 2014లో ఫిబ్రవరిలో అప్పటి కేంద్ర మంత్రిగా ఉన్న పనబాక లక్ష్మి ఇక్కడ కమ్యూనిటీ హాలు భవన నిర్మాణానికి రూ.ఐదు లక్షలు మంజూరు చేయడంతో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బేస్ మట్టంతోపాటు పిల్లర్స్ వరకే పరిమితమైన భవన నిర్మాణాన్ని ఆ తర్వాత వచ్చిన తెలుగు దేశం పట్టించుకోలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపీ కూడా దీనిని పట్టించుకోలేదు. అప్పటి నుంచి ఈ భవనం నిర్మాణం కోసం ఎదురు చూస్తోంది. ఈ విధమైన భవనాలను వినియోగంలోకి తెచ్చి జిల్లా కార్యాలయాలకు వినియోగించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వీటి పరిస్థితి ఇలా ఉండగా బాపట్ల శ్రీనివాస్ నగర్ కాలనీలో ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేరు మీద ఉన్న స్థలం సైతం కబ్జాకు గురైందంటే ఇక్కడ భూ కబ్జాదారుల పరిస్థితి ఏ విధంగా ఉందో విశదమవు తోంది. అటువంటి పరిస్థితుల్లో ఒక ముఖ్యమంత్రి పేరు మీద ఉన్న స్థలానికే దిక్కు లేని పరిస్థితుల్లో ఎటువంటి రక్షణ లేకుండా వదిలేసిన ప్రభుత్వ స్థలాలు, భవనాలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ దశలో ప్రధానంగా మున్సిపల్ అధికారులు ఈ స్థలాలు భవనాలను వినియోగంలోకి తేవాలనే యోచనతో పాటు, విలువైన ఈ ఆస్తుల సంరక్షణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక పుష్కర కాలానికి పైగా విశ్వబ్రాహ్మణ కాలనీలోని ఈ కమ్యూనిటీ హాలు నిర్మాణ దశలో ఆగిపోయి అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ఆ ప్రాంత ప్రజలు విమర్శిస్తు న్నారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలో కొన్ని కోట్ల రూపాయల విలువైన స్థలాలు ఇలా దుబారాగా పడి ఉండ డంపై అనేకమంది విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రధానంగా నిరుపయోగం ఉన్న భవనాలు, స్థలాలు జిల్లా కేంద్రమైన తర్వాత బాపట్ల ప్రాంతంలో అనేక భవనాలకు కొరత ఏర్పడిన నేపథ్యంలో జిల్లా కార్యాలయాల ఏర్పాటుకు భవనాలు లేక అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఖాళీగా ఉన్న స్థలాల్లో భవనాలు నిర్మాణంతోపాటు, నిలిచిపోయిన నిర్మాణాలను పూర్తి చేసి ఏదో ఒక శాఖకు ఇస్తే ఉపయోగకర రంగా ఉంటుందనే అంశంపై అధికారులు దృష్టి సారించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

నిరుపయోగంగా పడి ఉన్న స్కౌట్స్ అండ్ గైడ్స్ భవనం

అయిదో రోజూ 'జ్ఞానజ్యోతి'

ప్రజాశక్తి-భట్టిప్రోలు

స్త్రీ శిశు సంక్షేమ శాఖ సర్వ శిక్ష అభియాన్ పాఠశాల విద్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ శిక్షణా కార్యక్రమం సోమవారంతో అయిదో రోజు పూర్తి చేసుకుంది. ఇందులో భాగంగా వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలు వేడుకలను నిర్వహించారు. ప్రీ స్కూల్ యాక్టివిటీస్, చార్ట్ వర్క్, టిఎల్‌ఎం తయారీ చేసి, ఆట పాటలు, కథలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ డి మాణిక్యం, సునీత, పాఠశాల హెచ్‌ఎం కె అరుణకుమారి, ఉపాధ్యాయులు సుబ్బారావు తదితరులు ఉన్నారు.

ఐలవరంలో..

మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమంలో అంగన్‌వాడీలకు పలు అంశాలపై శిక్షణ అందించారు. ఐసిడిఎస్ పట్టుకోలు సెక్టార్ సూపర్‌వైజర్ సంపూర్ణ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చాట్‌వర్క్ ద్వారా ప్రదర్శన నిర్వహించారు. అయిదోరోజు ముగింపు కార్యక్రమం ద్వారా పాఠశాలలో నిర్వహించాల్సిన పలు కార్యక్రమాలపై పాఠశాల హెచ్‌ఎం మాచర్ల మోహన్‌రావు, యోగేశ్వరరావు కార్యకర్తలకు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న మహిళలు

కొల్లూరు:

కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం 5వ రోజు ముగిసింది. సూపర్‌వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పలు అంశాలపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జి విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఈసీసీఈ కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. స్కూల్ రెడీనెస్ మేళాను జరపాలని, సమాజాన్ని భాగస్వామ్యం చేయాలని వివరించారు. అందరూ బాగా పనిచేసి అంగన్‌వాడీ కేంద్రాలలో ఎక్కువ నమోదును పెంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కెఆర్‌పి సుధాకర్, డిఆర్‌పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చుండూరు:

చుండూరు మండలం మోతుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ శిక్షణ కార్యక్రమం 5వ రోజు ముగిసింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరాజు కుమారి కార్యకర్తలకు పలు రకాల అంశాలపై శిక్షణను అందించారు. చార్ట్ వర్కు ఈసీసీఈ నిర్వహించే విధానంపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ అంగన్‌వాడీలకు ఎంతో దోహదపడుతుందని, మంగళవారం జరిగే శిక్షణ కార్యక్రమాన్ని కూడా అందరు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మల్లికార్జునరావు, ఆశ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రమతోనే పట్టణ పరిశుభ్రత

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే కార్మికుల శ్రమతోనే సాధ్యమని సిఐటియు నాయకులు అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోస్టు కార్డు ఉద్యమం స్థానిక పోస్టాఫీస్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పకుండా పురపాలక సంఘ పరిధిలోనే కార్మికులు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పోస్టు కార్డుల ద్వారా ఉద్యమం నిర్వహించేందుకు ఫెడరేషన్ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో ప్రజల సమస్యలు అవసరాలు తీర్చడమే గాక ప్రజా ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని పరిరక్షించడానికి మున్సిపల్ కార్మికులు ఎంతోగానో శ్రమిస్తున్నారు. వారి ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా కార్మికులు పనిచేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కరోనా సమయంలో కార్మికులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా పరిసరాల పరిశు భ్రతపై ప్రాధాన్యత చూపారని గుర్తు చేశారు. ఆప్కాస్ రద్దు చేసి కార్మికులను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించవద్దని, అలా జరిగితే కార్మికులు నరకం చూడాల్సివస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి కుటుంబాల్లో వెలుగు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ యూనియన్ అధ్యక్షులు ఉసురుపాటి శామ్యూల్, జి పెద్ద మార్కు, కె మారుతి, డి యెహోషువా, పారిశుధ్య కార్మికుల అధ్యక్షులు పి ఆదాం, జి భీష్మ, వీరయ్య, వెంకట్రావు, శ్రీను, లక్ష్మీనారాయణ, హనుమంతరావు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ర్యాలీ

చీరాలలో లేఖలు పోస్టు చేస్తున్న కార్మికులు

సిఎంకు లేఖలు రాసి కార్మికుల నిరసన

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలంటూ వేడుకోలు

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దు చేయాలని ఆలోచనలో ఉందని అదే జరిగితే గత వైసీపీ ప్రభుత్వం అప్కాస్ ద్వారా ఏర్పాటు చేసిన పొరుగు సేవలు కార్మికుల ఉద్యోగ భద్రత ఉండదని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీఐటీయూ చీరాల కమిటీ నాయకులు బాపట్ల జిల్లా కన్వీనర్ చిమట వీరాస్వామి అన్నారు.పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా కార్మికులు అందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సోమవారం చీరాల మునిసిపల్ కార్మికులు ఏపి మునిసిపల్ వర్కర్స్%డ% ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటీయు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సామూహిక లేఖలు రాసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కాలంలో ఏర్పాటు చేసిన ఆప్కాస్ ను రద్దు చేయాలని ఇటీవల జరిగిన మంత్రివర్గం సమావేశం తీర్మానించిందని అన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆప్కాస్ ను రద్దుచేసి ఒప్పంద కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తుందని కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ ను రద్దు చేస్తే మున్సిపాలిటి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీఐటీయూ చీరాల కమిటీ నాయకులుబాపట్ల జిల్లా కన్వీనర్ చిమట వీరాస్వామి చీరాల కమిటీ నాయకులు జీ. ఇమ్మానియెల్, డి.శామ్యూల్, క్రాంతిసాగర్, సింగయ్య, షేక్ చాంద్ బాషా,గొల్లప్రోలు నాగేశ్వరరావు,పి. సురేష్, బి.రాబాబు, తదితరులు పాల్గొన్నారు

వెండి కిరీటం బహూకరణ

ప్రజాశక్తి-వేటపాలెం: మహాశివరాత్రి పండుగ పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని రామన్నపేట రామలింగే శ్వర దేవస్థానానికి వెండి కిరీటం బహూకరించారు. సత్యహరిచంద్ర నాటక కళాకారులు కీ.శే దుబ్బు వెంకట సుబ్బారావు మనవడు జూనియర్ డివి సుబ్బారావు ధర్మపత్ని మౌనిక, కుమారుడు ఆదర్శ్, కుమార్తె శన్విక సుమారు 115 గ్రాముల రూ.15,000/- విలువ గల వెండి కిరీటాన్ని స్వామివారికి అలంకరణ నిమిత్తం సోమవారం బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పోతిని శ్రీనివాసరావు, గ్రామసేనాధిపతులు, శివాలయం కమిటీ వారు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-పంగులూరు

గ్రామాల్లో తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టాలని ఎంపీడీవో స్వరూపరాణి అన్నారు. సోమవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో పారిశుధ్యం, కాలువల పూడికతీత, మంచినీటి నిర్వహణ, క్లోరినేషన్ వంటి పనులు చేపట్టాలని ఆమె కోరారు. 15 రోజులకు ఒకసారి గ్రామాల్లో బ్లీచింగ్ చల్లాలని అన్నారు. రోడ్లపై చెత్త నిల్వలు తొలగించాలన్నారు. చెత్తను సంపద కేంద్రాలకు తరలించి దాని ద్వారా వర్మీ ఎరువులను తయారు చేయాలని, పంచాయతీల ఆదాయం పెంచుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల నిర్మూలనకు అవసరమైన పరిస్థితి చర్యలను వెంటనే చేపట్టాలని ఆమె కోరారు. వేసవి దృశ్య గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు చేతిపంపులు మరమ్మతులు వెంటనే చేయాలని, మండలంలో ఎక్కడ నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

ఎపి స్టేట్ ఫైబర్ నెట్ చైర్మన్

జివి.రెడ్డి రాజీనామా

టిడిపి సభ్యత్వానికి కూడా..

జివి రెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

ఎపి స్టేట్ ఫైబర్ నెట్ జివి.రెడ్డి తన పదవికి, టిడిపి సభ్యత్వానికి రాజీనామా చేశారు. మార్కాపురం ప్రాంతానికి చెందిన జివి.రెడ్డి పిన్న వయసులో రాష్ట్ర స్థాయి రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించు కున్నాడు. టిడిపిలో కీలకంగా వ్యవహరించిన జివి.రెడ్డికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కీలకమైన పదవి వరించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎపి స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్‌గా జివి.రెడ్డిని నియమించారు. గత ఏడాది నవంబర్ 16న జివి రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఫైబర్ నెట్ లిమిటెడ్‌కు ఎమ్‌డిగా ఐఎఎస్ అధికారి దినేష్‌కుమార్ వ్యవహరిస్తున్నారు. జివి.రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విధులు, అధికారాలు అప్పగించకపోవడంతో మనస్తాపం చెందినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆ సంస్థలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను నిలదీశారు. ఫైబర్ నెట్‌కు ఎమ్‌డిగా దినేష్‌కుమార్ వ్యవహారంతో వందల కోట్లు నష్టం వాటిల్లుతోందని ప్రభుత్వానికి సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఈ విషయంపై చంద్రబాబు, సంబంధిత శాఖ మంత్రి బీసీ. జనార్ధన్‌రెడ్డి పట్టించుకోలేదని సమాచారం. ఈ నేపథ్యంలో ఇటీవల జివి.రెడ్డి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎపి స్టేట్ ఫైబర్ నెట్‌లో జరుగుతున్న నష్టాన్ని వివరించారు. ఐఎఎస్ అధికారి దినేష్‌కుమార్ దేశద్రోహానికి పాల్పడ్డారని ఆరోపించాడు. ఆధారాలతో సహా నిరూపిస్తానని చెప్పాడు. అధికార పార్టీకి కొంత ఇబ్బందికరమైన వ్యాఖ్యలు చేయడంతో సిఎం చంద్రబాబు, మంత్రి బీసీ.జనార్ధన్‌రెడ్డి సీరియస్‌గా తీసుకున్నట్లు తెలిసింది. జివి.రెడ్డితో మంత్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడిన సమయంలో ఐఎఎస్ అధికారిపై పెద్ద పెద్ద ఆరోపణలు చేశావు....ఎంత ధైర్యం అంటూ జివి.రెడ్డిని వారించినట్లు తెలిసింది. జివిరెడ్డి ప్రెస్‌మీట్‌ను ఐఎఎస్ అధికారులు సైతం సీరియస్‌గా తీసుకున్నట్లు తెలిసింది. జివి.రెడ్డి విషయంలో అంతర్గతంగా పెద్ద రచ్చ జరిగినట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన జివి.రెడ్డి ఇక ఆ పదవిలో, తెలుగుదేశం పార్టీలోనూ కొనసాగేందుకు ఇష్టపడలేదు. దీంతో ఎపి స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ పదవికిరాజీనామా చేశారు. అదేవిధంగా టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పదవికి, టిడిపి ప్రాథమిక సభ్యతానికి కూడా రాజీనామా చేశారు. రాజీనామా లేఖను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు పంపారు. ఇకపై ఏ రాజకీయ పార్టీలోనూ చేర బోనని ప్రకటించారు. పూర్తిగా న్యాయ వాద వృత్తిలో కొనసాగుతానని జివి.రెడ్డి తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

కలెక్టర్ త మీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఆర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు.కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ, కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చే ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం చెబుతూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు.

డికె రిజిస్టర్ ట్యాంపరింగ్‌పై చర్యలు తీసుకోండి

ఒంగోలు తహశీల్దారు కార్యాలయంలో 1412, 1415 ఫసలి డికె రిజిస్టర్లలో ట్యాంపరింగ్ జరిగిందని, ఈ విషయమై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియాను బీసీ సంక్షేమ సంఘం బంకా చిరంజీవి కోరారు. బాధితులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అప్పటి ఒంగోలు తహశీల్దారు కొండారెడ్డి చిరంజీవి రికార్డు ట్యాంపర్ అయినట్లు ఎండార్స్‌మెంట్ ఇచ్చినా పోలీసులు ఫిర్యాదు చేయలేదన్నారు. ఒంగోలు తహశీల్దార్ కార్యాలయంలో 1415 ఫసలి డికె రిజిస్టర్‌ను సమాచార హక్కు చట్టంలో 2013 జూన్ 2న ఇచ్చినట్లు తెలిపారు. డికె రిజిస్టర్‌లో 1 నుంచి 47 వ పేజీలలో లబ్దిదారుల పేర్లు తేదీ 14/06/2006 జూన్ 14 వరకు నమోదై ఉన్నాయన్నారు. తరువాత కాలంలో, 48, 49 పేజీలలో కొత్తగా కొన్ని పేర్లు అక్రమంగా రాశారని కలెక్టర్‌కు రికార్డు చూపించారు. ఈ రికార్డులను పరిశీలించిన కలెక్టర్ వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని, విచారణ అధికారిగా సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యు అధికారి బి.చిన ఓబులేసు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, పార్థసారధి, జాన్సన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

డాక్టర్ టి.జమున

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అధునాతన వైద్య పరికరాలు ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానాన్ని వైద్యులు, సిబ్బంది అందిపుచ్చుకోవాలని, అప్పుడే అత్యవసర పరిస్థితుల్లో రోగిని కాపాడే సామర్థ్యం వస్తుందని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.జమున తెలిపారు. జిజిహెచ్‌లో సైరిక్స్ సంస్థ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ ఎక్విప్‌మెంట్ మేనేజ్‌మెంట్‌పై వైద్య సిబ్బందికి వర్క్ షాప్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జమున మాట్లాడుతూ పరికరాల పని తీరును తెలుసుకుని, వాటి నిర్వహణ ఎంతో ముఖ్యమని నర్సింగ్ సిబ్బందికి ఉద్బోధించారు. డివిజన్ మేనేజర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ పరికరాలు అందుబాటులో ఉంచటం మాత్రమే కాకుండా పీరియాడికల్‌గా సిబ్బందికి శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం సైరిక్స్ సిబ్బంది వెంటిలేట ర్ డిఫాబ్యులేటర్ పనితీరు, సాంకేతిక సమస్యలను అధిగ మించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. జిజిహెచ్ విభాగ ఇంజనీర్స్ సురేష్, జిల్లా ఇన్‌ఛార్జి సురేష్ బాబు , జాషువా, రిసోర్స్ పర్సన్స్‌గా వ్యహరించారు. ఈ కార్యక్రమంలో బయో మెడికల్ టెక్నీషియన్ శరత్, సౌజన్య, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సైరిక్స్ ప్రతినిధి

పిడిఎఫ్ నేత లక్ష్మణరావును గెలిపించండి

సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య

ప్రజాశక్తి -బాపట్ల

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్. లక్ష్మణరావును గెలిపించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.గంగయ్య పిలుపు నిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1985లో రద్దయిన శాసన మండలిని 2007లో అప్పగి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పునరుద్ధరించినట్లు తెలిపారు. అప్పట్లో యుటిఎఫ్ వ్యవస్థాపకులు, సీనియర్ నాయకులు కామ్రేడ్ దాచూరి రామిరెడ్డి వ్యూహాత్మకంగా ఉపాధ్యాయ నియోజక వర్గాలు, పట్టభద్రుల నియోజకవర్గాలలో అభ్యర్థులను పోటీలో నిలబెట్టి విజయం సాధించారు. రామిరెడ్డి, చుక్కా రామయ్య, బాలసుబ్రహ్మణ్యం, నాగేశ్వర్, శర్మ, గేయానంద్ , విక్టర్ , నాగేశ్వరావు, సూర్యారావు, లక్ష్మణరావు విజయం సాధించినట్లు తెలిపారు. అనంతరం సాబ్జీ, వెంకటేశ్వరావు, గోపీ మూర్తి మేధావులను పోటీలో పెట్టి విజయం సాధించినట్లు తెలిపారు. పిడిఎఫ్ అంటే ప్రజల పక్షమని, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల , రైతు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, అంగన్‌వాడీ, ఆశ, వర్కర్ల పక్షాన నిలబడి మండలిలో అనేక విషయాలపై అర్థవంతమైన చర్చలకు తెర తీశారన్నారు. సమస్యల పరిష్కారంతో పిడిఎఫ్ కు ప్రత్యేకత సంతరించుకుందన్నారు. రాజశేఖరరెడ్డి, చంద్రబాబు నాయుడు సైతం మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలను ప్రశంసించినట్లు తెలిపారు. శాసన మండలికి రాజకీయ నిరుద్యోగులను పంపడమే ధ్యేయంగా రాజకీయ పార్టీలు నడుచుకుంటున్నట్లు తెలిపారు. మేధావులు ఉండాల్సిన పెద్దల సభకు క్రమంగా వన్నె తగ్గుతుందన్నారు. విలువలకు తిలోదకాలిచ్చి మండలిలో తమ బలం పెంచుకొనే పనిలో రాజకీయ పార్టీలు ఉన్నాయన్నారు. వితపు బాలసుబ్రహ్మణ్యం, కెఎస్.లక్ష్మణరావు లాంటి విద్యావంతులు, మేధావుల అవసరం మనకు ఎంతైనా ఉందన్నారు. విద్యా, వైద్య , వ్యవసాయ రంగాలలో ఇచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మండలిలో ప్రశ్నించే గొంతుక ఉండగూడదనే లక్ష్యంతో ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాలలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజకీయ పార్టీలు తమకు అనుకూలమైనవారికి మద్దతు పలుకుతూ మేధావులను ఓడించడానికి కుయుక్తులు పన్నుతున్నారన్నారు. వ్యవస్థలపై అవగాహన గల మేధావులను దూరం చేస్తున్నారరన్నారు.బడుగు, బలహీన వర్గాలకు , నిరుద్యోగులకు న్యాయం జరగాలన్నా, ఈ సమాజానికి మంచి జరగాలన్నా మేధావులు మండలిలో ఉండాలన్నారు. ఈ విషయాన్ని పట్టభద్రులు ఆలోచించి ప్రలోభాలకు లొంగకండా మేధావి వర్గానికి చెందిన గుంటూరు, కష్ణా జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గ అభ్యర్థి కెఎ.లక్ష్మణరావు ను పెద్దల సభకు పంపేందుకు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని గంగయ్య కోరారు. ఈ సమావేశంలో మజుందర్, కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిహెచ్. గంగయ్య

డిఒకు వినతి పత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు విడుదల చేయాలని కోరుతూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి పి. కల్పన మాట్లాడుతూ నూతన మెనూ అమలు చేయాలని కార్మికులపై వత్తిడి తెస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసం ఒక్కొక్క విద్యార్థికి రూ.20 మెనూ ఛార్జీ పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల సంఖ్యను పెంచడానికి, పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంగా పథకం రూపొందించారని తెలిపారు. గత 23 సంవత్సరాల నుంచి రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాల్లోని మహిళా కార్మికులు మధ్యాహ్న భోజనం తయారీకి రోజూ ఏడు గంటల పాటు పనిచేస్తున్నట్లు తెలిపారు. కేవలం రూ.3 వేల అతి తక్కువ వేతనాలతో వెట్టిచాకిరీ చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. 9,10 తరగతుల విద్యార్థులకు వండిపెట్టే వర్కర్లకు వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రతినెల 5వ తేదిలోపు వేతనాలు, బిల్లులు చెల్లించాలన్నారు. సంవత్స రానికి రెండుజతల యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఇఒ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సోమయాజులు, మరాఠీ, భారతి, మాణిక్యమ్మ, వెంకటేశ్వరమ్మ, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.